జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 25-07-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 737 పేజీలు: 4 వెల: రూ.7

# చింతాడ రవి.. గృహ నిర్బంధం





✳ మిర్తిబట్టి అక్రమాలు పరిశీలన బయలుదేరిన చింతాడ ✳ అడ్డుకున్న పోలీసులు ✳ పోలీసుల తీరును నిరసిస్తూ వైసీపీ శ్రేణులు నినాదాలు ✳ చింతాడ వస్తే అడ్డుకునేందుకు కొత్తరోడ్డు మిర్తిబట్టి కాలువ వద్ద టీడీపీ శ్రేణులు ✳ రైతుల ప్రయోజనం కోసమే ఎడమ కాలువ మరమ్మతులు ✳ నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ ఢిల్లేశ్వరరావు

శ్రీకాకుళం/ఆమదాలవలస, జులై 24 (వార్త): కొత్తరోడ్డు వద్ద మిర్తిబట్టి అక్రమాలను పరిశీలించేందుకు పార్టీ శ్రేణులతో వెళ్లేందుకు శుక్రవారం ఉదయం వైసీపీ ఆమదాలవలస నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చింతాడ రవికుమార్ బయలుదేరగా పోలీసులు ఆయన నివాసం వద్దే అడ్డుకున్నారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా రవికుమార్‌ను పోలీసులు గృహనిర్బంధం చేశారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చింతాడ రవికుమార్ ఇంటికి చేరుకున్నారు. పోలీసుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో అక్కడ వాతావరణం వేడెక్కింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రవికుమార్ ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నిస్తుంటే పోలీసులు అక్రమంగా అడ్డుకుంటున్నారని చింతాడ రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కొత్తరోడ్డు మిర్తిబట్టి వద్దకు వస్తే అడ్డుకునేందుకు కాలువ వద్దకు పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులతో పాటు తోటాడ, అక్కివరం రైతులు కూడా చేరుకున్నారు. దీంతో పోలీసులు ఇక్కడికి చేరుకున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ టీడీపీ శ్రేణులు మిర్తిబట్టి వద్ద పడిగాపులు కాశారు.





## రైతుల కోరిక మేరకే నిర్మాణం..



నారాయణపురం ప్రాజెక్ట్ ఛైర్మన్ ఢిల్లేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ నారాయణపురం ఆనకట్ట ఎడమ కాలువ మరమ్మతు పనులను పూర్తిగా రైతుల ప్రయోజనాలు, వారి కోరిక మేరకే చేపడుతున్నామన్నారు. కొత్త రోడ్డు వద్ద కాలువ అక్రమణకు గురైందంటూ వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసమే ఇలాంటి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారుల పర్యవేక్షణలోనే పనులు ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు, వారి పూర్తి పర్యవేక్షణలోనే ప్రస్తుతం కాలువ మరమ్మతు పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. రైతుల పంట పొలాలు ముంపునకు గురికాకుండా శాశ్వత పరిష్కారం కోసం కాలువ వాల్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. రైతులందరికీ మేలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.





## కాలువ రక్షణ గోడ నిర్మాణానికి..
## పైసా వసూల్

కొత్తరోడ్డు వద్ద మిర్తిబట్టి కాలువకు రెండు వైపులా రక్షణ గోడ నిర్మాణానికి కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఒక్కొక్కరి నుంచి రూ.50వేలు దండుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. ఓ ప్రజాప్రతినిధి పేరు చెప్పి ఇప్పటికే డబ్బులు వసూలు చేస్తున్నారు. డబ్బులు ఇచ్చేందుకు కొందరు ససేమిరా అనడంతో పాటు ఎదురుదిరగడంతో వారిని భయపెట్టేందుకు సైతం వెనుకాడడం లేదు. మిర్తిబట్టి కాలువ ఆక్రమణ విషయం పక్కన పెడితే ఈ కాసుల దండుడుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం కొత్తరోడ్డు వద్ద ఇదే విషయం హాట్‌టాపిక్‌గా మారింది.

(ఈ కాసుల దండుడులో ఎవరెవరు ఉన్నారు, ఎంతెంత మొత్తంలో వసూలు చేస్తున్నారు.. సూత్రధారులు ఎవరు? పాత్రధారులు ఎవరు? అనేది 'జాతీయ వార్త'లో త్వరలో సమగ్ర కథనం)

# రెండు బైక్‌లు ఢీ



జలుమూరు, జులై 24 (వార్త): అతివేగం ప్రమాదకరం.. బైక్‌పై వెళ్లేవారు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని పోలీసులు పదేపదే చెబుతున్నా.. అవగాహన కల్పిస్తున్నా.. అపరాధ రుసుం విధిస్తున్నా కొందరు వారి మాటను పట్టించుకోవడం లేదు. దీని కారణంగా ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కన్న వారికి కన్నీటిని మిగుల్చుతున్నారు. జలుమూరు మండలంలోని చల్లవానిపేట వద్ద రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. శుక్రవారం చల్లవానిపేట వద్ద రెండు బైకులు వేగంగా వచ్చి ఒక్కసారిగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మనోహర్ అనే వ్యక్తి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. భరత్, చందు, శివ, కీర్తనలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు స్పందించి, క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం నరసన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనపై జలుమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



✳ ఒకరు మృతి, మరో నలుగురికి గాయాలు ✳ చల్లవానిపేటలో రోడ్డు ప్రమాదం ✳ మిన్నంటిన రోదనలు ✳ అతివేగం, హెల్మెట్ ధరించకపోవడమే కారణం

## వైభవంగా..
## మారురథయాత్ర

శ్రీకాకుళం, జులై 24 (వార్త): జిల్లావ్యాప్తంగా మారురథయాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకాకుళం నగరంలోని రైతు బజారు సమీపంలోని గుండిచా మందిరంలో శుక్రవారం జగ న్నాథ, సుభద్ర, బలభద్ర స్వామిలను ఆలయ ప్రధాన అర్చకులు సుభాష్ చంద్ర పండా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులు దీరారు. సాయంత్రం నాలుగు గంటల సమీపంలో రథంపై స్వామి వారిని గుండిచా మందిరం నుంచి బొందిలీపురం జగన్నాథ మందిరానికి ఊరేగింపుగా తరలించారు. భక్తులు స్వామి వారి రథాన్ని లాగేందుకు పోటీ పడ్డారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# తమ్మినేనితో తలవంపులు..సీదిరితో సిగ్గుచేటు

**- జిల్లా ప్రతిష్టను దిగజార్చిన వైసీపీ నేతలు**

**పలాస, జులై 24 (వార్త):** జిల్లా రాజకీయ చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా రాజకీయ విలువలు మంటగలుస్తున్నాయని, కొందరి నేతల వ్యక్తిగత ప్రవర్తన, వివాదాస్పద చర్యలు జిల్లా పరువును రోడ్డున పడేస్తున్నాయని స్థానిక ప్రజలు, మేధావులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక కుటుంబం యొక్క ప్రతిష్ట అందులోని వ్యక్తుల ప్రవర్తన మీద ఎలా ఆధారపడి ఉంటుందో, రాజకీయ పార్టీల గౌరవం కూడా ఆ పార్టీ నాయకుల నైతికత మీదే ఆధారపడి ఉంటుందనే పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తన కార్యాలయం నుంచి శుక్రవారం విడుదలైన ప్రకటనలో పేర్కొన్నారు.



### భూమిని కొట్టేసిన సీతారామ్..

మాజీ స్పీకర్ సీతారాం ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో ఉండి, ఎన్నో కీలక మంత్రి పదవులు చేపట్టి, అత్యంత హుందాగా నడుచుకున్న నేతగా పేరు తెచ్చుకున్న తమ్మినేని సీతారామ్, వైఎస్సార్‌సీపీలోకి వెళ్లిన తర్వాత ఆయన రాజకీయ శైలి పూర్తిగా మారిపోయిందనే గౌతు శిరీష విమర్శించారు. తాజాగా వెలుగులోకి వచ్చిన ఒక భూమి వ్యవహారం జిల్లా రాజకీయాల్లో సంచలనం సృష్టించిందని, సుమారు రూ.4 కోట్ల విలువైన భూమి కోసం, బ్రతికున్న భూయజమానిని చనిపోయినట్లుగా చూపిస్తూ కొందరు అధికారులను మభ్యపెట్టి డెత్ సర్టిఫికెట్ ఇప్పించారని సీతారాం అని పేర్కొన్నారు. అంతేకాకుండా, మరొకరిని తెరపైకి తెచ్చి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ సృష్టించి, ఆ భూమిని తన కొడుకు పేరు మీదకు మార్చుకునే ప్రయత్నం చేశారనే ఆరోపణలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయని మండిపడ్డారు. శాసనసభకు అధ్యక్షత వహించి, అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వివాదాల్లో ఇరుక్కోవడం విచారకరమన్నారు.

రాజకీయాల్లో మాటల తూటాలు, ప్రత్యర్థులపై జరిగే దుష్ప్రచారం ఎంతటి ఘోరమైన పరిణామాలకు దారితీస్తాయో చెప్పడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఉదంతాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నా రు. కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా, ప్రభుత్వ మారిన తర్వాత లక్ష విలువ చేసే ఫర్నిచర్ విషయమై సోషల్ మీడియాలో వేధించిన తీరు తీవ్ర విషాదానికి దారి తీసిందని, ఆనాటి వేధింపులు తట్టుకోలేక ఆయన ఆత్మహత్య చేసుకోవడం తెలుగు రాజకీయ చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోయిందని తెలిపారు. ఇతరులపై సోషల్ మీడియా ద్వారా నిరాధార ఆరోపణలు చేసి, వారి ఆత్మభిమానాన్ని దెబ్బతీసే పార్టీలు, నేడు తమ సొంత పార్టీ నాయకులు చేస్తున్న అక్రమాలపై ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

### జిల్లా కీర్తి ప్రతిష్టలకు మచ్చ

ఒకప్పుడు శ్రీకాకుళం జిల్లా రాజకీయాలు అంటే ఎంతో హుందాదనానికి, పద్ధతులకు నిలయంగా ఉండేవని, తెలుగుదేశం, కాంగ్రెస్ వంటి ఏ పార్టీలు ఉన్నా జిల్లాకు చెందిన నాయకులు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తప్ప, ఇలాంటి వివాదాలతో జిల్లా పరువును ఎప్పుడూ బజారుకీడ్చలేదని, ప్రస్తుతం మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు వ్యవహారశైలితో పాటు, తమ్మినేని సీతారామ్ వివాదాలు జిల్లా ప్రజలను తలదించుకునేలా చేస్తున్నాయని ఆమె వెల్లడించారు. ప్రజాక్షేత్రంలో ఉండాల్సిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఇలాంటి క్రిమినల్ ఛాయలున్న పనులకు పాల్పడుతుండటం వల్ల రాజకీయ వ్యవస్థపైనే ప్రజలకు నమ్మకం సడలిపోతోందని ఎమ్మెల్యే మండిపడ్డారు.

# చిట్టి చేతులు.. గట్టి సాయం



**మందస, జులై 24(వార్త):** చిట్టి చేతులు గట్టిసాయం చేశాయి. చిన్నారులంతా ఏకమై.. చదువుల తల్లి రుణం తీర్చుకున్నారు. మందస మండలంలోని లోహరిబంద ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాఠశాలకు బీరువా అందజేశారు. 2025-26 సంవత్సరంలో 5వతరగతి చదివిన విద్యార్థులు తాము చదువుకున్న మోడల్ ప్రైమరీ స్కూల్ లోహరిబంద బడి ఋణం తీర్చుకొనుటకు ఒక బీరువా అందజేయగా.. ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.మురళీమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలోనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధ్యం



**మెళియాపుట్టి, జులై 24 (వార్త):** పాఠశాలలోనే విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి సాధ్యపడుతుందని మండల అధికారులు, కూటమి నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మెగా పీటీఎం 4.0 కార్యక్రమాన్ని శుక్రవారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. మెళియాపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బూరగాన చిన్నబాబు, ప్రధానోపాధ్యాయులు మహాలక్ష్మీ, ఎస్‌డీఆర్ఆర్ఎం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బోరువెల్లి చంద్రమౌళి, కస్తుర్బా విద్యాలయంలో ఎస్ఓ రమ్య, నలంద పబ్లిక్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ జేజేఎస్ ప్రతాప్, ఎంపీపీ స్కూల్లో ప్రధాన ఉపాధ్యాయులు గోవిందరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్య వ్యవస్థలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్రను గూర్చి తెలియజేస్తునే కూటమి ప్రభుత్వం విద్యకు అధికమొత్తంలో నిధులు కేటాయిస్తుందని దీంట్లో భాగంగానే ఇటీవల తల్లికి వందనం నిధులు జమైనట్లు వారు తెలిపారు. ప్రధానంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఈ పర్యాయం కూడా స్థానిక విద్యార్థులు చేసిన చాలా ప్రాజెక్టులను అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, మండల విద్యాశాఖధికారులు ఎస్ దేవేంద్రరావు, మల్లారెడ్డి పద్మనాభం, ఏఈ గణేష్, అధ్యాపకులు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

**- హరిపురం, రాధాకృష్ణపురంలలో వైద్య శిబిరాలు**

**మందస, జులై 24(వార్త):** మందస మండలంలోని హరిపురం, భైరిసారంగపురం



పంచాయతీలోని రాధాకృష్ణపురం సమీపంలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలలో విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. జాతీయ ఆంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా, జిల్లా ఆంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఆంధత్వ నివారణ సంఘం చైర్మన్ కలెక్టర్ ఆదేశాలు ప్రకారం పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. 220మంది విద్యార్థులకు మందస మండల నేత్ర వైద్యాధికారి రోణంకి వెంకటరమణ కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపం ఉన్న 16మంది కంటి అద్దాలకు సిఫార్సు చేశారు. ఈ సందర్బంగా కంటి వ్యాధులు, నేత్ర సంరక్షణపై పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ పి.గణపతి, ఉపాధ్యాయులు వై.త్రివేణి, వై.రూప, సునీత, ఏఎన్ఎం టి.మమ్మీదేవి, హెచ్.వి. పి. భారతి, హెల్త్ సెక్రటరీ హేమలత, హెల్త్ అసిస్టెంట్ పి.కాంతారావు, ఆశ వర్కర్లు మంగమ్మ, తేజేశ్వరి, ప్రభావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మందస మండలంలోని హరిపురంలో గల జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు బుధవారం కంటి పరీక్షలు నిర్వహించారు. మందస మండల నేత్ర వైద్యాధికారి రోణంకి వెంకటరమణ కంటి పరీక్షలు కంటి పరీక్షలు జరిపారు. 440 మంది విద్యార్థులకు రెండు రోజులుగా నిర్వహించిన శిబిరంలో మందస పీహెచ్ సీ వైద్యాధికారిణి మౌనిక పర్యవేక్షణలో ఈ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. దృష్టి లోపం ఉన్న 27మందికి కంటి అద్దాలకు సిఫార్సు చేశారు. కంటి వ్యాధులు, నేత్ర సంరక్షణ పై పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి.గోపీచంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ వై.నిర్మల, ఎంఎల్ హెచ్ పీ ఎ.ప్రమీల, ఆశా జి.భారతి, ఆర్.పుష్పలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మారావు కుటుంబానికి వైసీపీ పరామర్శ

**సోంపేట, జులై 24 (వార్త):** ఇటీవల విద్యుత్ పనులు నిర్వహిస్తూ కరెంట్ షాక్ తో మృతి చెందిన నాతి ధర్మారావు కుటుంబాన్ని వైసీపీ నేతలు శుక్రవారం పరామర్శించారు. జింకిభద్ర గ్రామంలో నివసిస్తున్న ధర్మారావు కుటుంబాన్ని ఓదార్చి వారికి భరోసా ఇచ్చారు. కాంట్రాక్ట్ లైన్మెన్ గా పనిచేస్తున్న ధర్మారావుకు సహాయం అందేలా కృషి చేస్తామని అన్నారు. పరామర్శ కార్యక్రమంలో వైసీపీ సమన్వయకర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, జెడ్పిటిసి తడక యశోద, మాజీ ఎంపీపీ ఇప్పిలి కృష్ణారావు, తడక జోగారావు, రమేష్,చల్ల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



# మన విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శం



**జి.సిగడాం, జులై 24 (వార్త):** తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. స్థానిక మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 3.0 మెగా పేరెంట్స్, టీచర్ మీటింగ్‌లో శుక్రవారం ఆయన పాల్గొని దిశా నిర్దేశం చేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం మెగా తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ యువనాయకుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఆలోచన అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని, పాఠశాల-అధ్యాపక వర్గాలతో సమన్వయం ఉంటేనే విద్యా ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువు పై దృష్టి పెట్టాల్సిన అవశ్యకతను తెలియజేశారు. నాణ్యమైన విద్యను అందించడం ,విద్యాపరంగా తలిదండ్రులు కూడా బాధ్యతాయుతంగా ఉండి విలువలతో కూడిన విద్యా ప్రమాణాలు పెంచుటకు ఈ మెగా పేరెంట్స్ మీటింగ్ పెట్టడం వెనుక ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, దుస్తులు, వసతి సదుపాయాలు,విద్యా సంస్థల్లో తీసుకుంటున్న పారదర్శక చర్యలు,డిజిటల్ లెర్నింగ్, ఇంగ్లీష్ మీడియం విద్యను బలోపేతం చేసే చర్యలు,పాఠశాల భవనాల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన మౌలిక వసతుల కార్యక్రమాలు వంటి అంశాలపై తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో కూటమి మండల అధ్యక్షుడు పైల విష్ణుమూర్తి, మీసాల రవికుమార్, ఎచ్చెర్ల ఎఎంసీ ఉపాధ్యక్షులు బురాడ వెంకటరమణ, మండల పీఏసీఎస్ అధ్యక్షులు బెవర జగన్నాథరావు, నక్క మురళీ, మండల ప్రత్యేకాధికారి చంద్రజీవన్, ఎంపీడీఓ జి.రామకృష్ణారావు, ఎంఈవో అరసాడ రవి, ముళ్ళ శ్రీనివాసరావు, జనసేన జిల్లా సీనియర్ నాయకులు భూపతి అర్జున్‌కుమార్, స్థానిక నాయకులు ముద్దాడ గౌరి, సిరుగుడి గోవిందరావు, మజ్జి కన్నం నాయుడు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల

# సమన్వయం ఎంతో అవసరం




**పలాస, జులై 24 (వార్త):** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఏపీటీపీసీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వజ్జ బాబూరావు అన్నారు. పలాస పట్టణ పరిధిలోని పలాస, కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ (పీటీమ్) 4.0 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఒక విద్యార్థి విజయంలో పాఠశాల బోధనతో పాటు కుటుంబ ప్రోత్సాహం కూడా సమానంగా అవసరమని చెప్పారు. పిల్లల చదువులు, ప్రవర్తన, క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై తల్లిదండ్రులు నిరంతరం శ్రద్ధ చూపాలని సూచించారు. పిల్లలతో ప్రతిరోజూ మాట్లాడి వారి విద్యా పురోగతిని తెలుసుకుంటూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన బోధన, విద్యార్థుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని, తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్య అనేది జీవితాన్ని మార్చే శక్తివంతమైన సాధనమని, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారి ఆసక్తులు, సామర్థ్యాలకు అనుగుణంగా ప్రోత్సహించాలని బాబూరావు అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందేలా బోధన సాగించాలని సూచించారు. అనంతరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశమైన ఆయన పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, హాజరు శాతం పెంపు, బోధన నాణ్యత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తెలిపిన సూచనలు, సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలాస తహసీల్దార్ శ్రీదేవి, మండల కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఖరీఫ్ కష్టాలు!

**కంచిలి, జులై 24(వార్త):** ఖరీఫ్ లో వరి సాగు చేస్తున్న రైతన్నకు ఆది నుంచే సాగునీటి కష్టాలు మొదలయ్యాయి. ప్రధానమైన సాగునీరు లేక ఈ ఏడాది వేల ఎకరాల్లో వెద పద్ధతిలో వరి సాగు చేస్తున్న రైతులు అప్పుడే నీటి కోసం ట్యాంకర్లను ఉపయోగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా వరి సాగులో మొలకలు వచ్చిన కొద్ది రోజుల్లోనే పంటలో ఏర్పడిన గాబును తొలగించేందుకు రసాయన మందులు పిచికారి చేయాల్సిన పరిస్థితులు తప్పడం లేదు. రసాయనాల పిచికారి కోసం అందులో వాడాల్సిన నీటి కోసం కనుచూపుమేరలో ఎక్కడా చుక్క నీరు లేకపోవడంతో కంచిలి మండలం డీజీపురం, బైరిపురం ప్రాంతాలలో ట్రాక్టర్ల పై ట్యాంకర్లు ఏర్పాటు చేసి పొలాల వద్దకు తీసుకువెళ్లి తద్వారా నీటిని స్ప్రేయింగ్ యంత్రాలలో నింపి వాటిలో రసాయనిక మందులు కలిపి పంటకు పిచికారి చేయాల్సిన పరిస్థితులు రైతులకు భారంగా మారుతున్నాయి.

పంటను కాపాడుకోవాలన్న లక్ష్యంతో రైతులు ఆర్థిక భారాన్ని సైతం తట్టుకుని ఇలా ట్యాంకర్లు ద్వారా నీటిని తరలించి పంటను కాపాడుకుంటున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు సరైన వర్షం లేకపోవడం, చెరువుల్లో నీరు లేకపోవడంతో రైతులకు ఇటువంటి బాధలు తప్పడం లేదు.



# మాజీమంత్రి అప్పలరాజు అరెస్టు అక్రమం

**- కక్షపూరిత, అవకాశవాద రాజకీయాలని విడనాడాలి**

**- మార్పు వెంకటరమణ(కృష్ణ) డిమాండ్**




**మందస, జులై 24(వార్త):** మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అరెస్టు అక్రమమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మార్పు వెంకటరమణ(కృష్ణ) అన్నారు. మందస మండలంలోని హరిపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన డాక్టర్ సీదిరి అప్పలరాజు మన ప్రాంతంలో ఎంతో మందికి వైద్యాన్ని అందించిన గొప్ప డాక్టర్ అన్నారు. రాజకీయంగా వైసీపీలో ఎమ్మెల్యేగా, మంత్రిగా మన ప్రాంత అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని, మన జిల్లాలో అధిక జనాభా ఉన్న సామాజిక వర్గాల్లో మత్స్యకారులు ఒకరు అన్నారు. అటువంటి పేద వర్గానికి చెందిన ఎటువంటి రాజకీయ నేపథ్యం లేకపోయినా రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగిన అప్పలరాజుపై రాజకీయ పెత్తందారీ వర్గాలు కక్ష పెంచుకుంటున్నాయన్నారు. ఎవరైనా పొరపాట్లు చేయడం సహజమని, అందులో భాగంగానే యాక్సిడెంట్ జరిగిందన్నారు. తన కుమారుడును అప్పలరాజు స్టేషన్ కు సరెండర్ చేశారని, సాధారణ యాక్సిడెంట్ కేసుగా చూడకుండా, కక్షపూరిత రాజకీయాలు ప్రవేశించాయన్నారు. ఇటువంటి విధానాల్ని వ్యతిరేకించడం మనందరి బాధ్యతని, పేద దానయ్య కుటుంబానికి కచ్చితంగా సహకారాన్ని అందించాలన్నారు. కూటమి ప్రభుత్వం దానయ్య కుటుంబానికి చేస్తున్న సహకారం ఆహ్వానిస్తున్నామని, అయితే ఈ సహకారం ఆ ఒక్క కుటుంబానికే వర్తిస్తే కచ్చితంగా అవకాశవాద రాజకీయ విధానమే అవుతుందన్నారు. ఇటువంటి అవకాశవాదాన్ని అందరం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. యాక్సిడెంట్లో చనిపోయిన నిరుపేద కుటుంబాలందరికీ ఈ విధానాన్ని వర్తింప చేయాలని, కక్షపూరిత, అవకాశవాద రాజకీయాలని విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు.

# తల్లికి వందనం నిధులతో పేదలకు న్యాయం

**-ఎంఎల్‌ఏ గౌతు శిరీషా చొరవతో సంబరాలు**

**-మండల తెలుగు యువత అధ్యక్షుడు ఔగానా ఈశ్వరరావు**



**మందస, జులై 24(వార్త):** తల్లికి వందనం నిధులతో పేదలకు న్యాయం జరుగుతోందని, పలాస నియోజకవర్గం ఎంఎల్‌ఏ గౌతు శిరీషా చొరవతో తల్లికి వందనం నిధులు అందుకున్న ఇళ్లలో సంబరాలు జరుపుకొంటున్నారని మండల తెలుగు యువత అధ్యక్షుడు ఔగానా ఈశ్వరరావు అన్నారు. మందస పట్టణంలోని గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ఎంతో విలువైనదని, ఎంఎల్‌ఏ గౌతు శిరీష చొరవతో పలాస నియోజకవర్గంలో నిధులు అందుకున్న లబ్ధిదారులు సంబరాలు జరుపుకొంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం విద్యా రంగంలో ఒక విప్లవాత్మక నిర్ణయమని, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకున్నా ప్రతీ విద్యార్థికీ రూ.15,000 ఆర్థిక సాయం అందించడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఫీజుల భారం పూర్తిగా తొలగిపోయిందన్నారు. ముఖ్యంగా ఆడపిల్లల చదువులకు ఇది ఒక వరం లాంటిదని, ఈ పథకాన్ని పలాస నియోజకవర్గంలో కూడా విజయవంతంగా అమలు చేయడంలో మన ప్రియతమ నాయకురాలు, గౌరవ ఎమ్మెల్యే గౌతు శిరీష పాత్ర అత్యంత కీలకమన్నారు. గౌతు శిరీష ప్రతీ సచివాలయం, ప్రతీ పాఠశాలను స్వయంగా పర్యవేక్షించి ఒక్క లబ్ధిదారుడికి కూడా ఇబ్బంది లేకుండా నిధులు అందేలా కృషి చేస్తున్నారన్నారు. విద్య పట్ల, తల్లుల సంక్షేమం పట్ల గౌతు శిరీష చూపుతున్న చొరవ, నిబద్ధత నిజంగా అభినందనీయమని, ఆమె నాయకత్వంలోనే పలాస నియోజకవర్గం విద్యారంగంలో ముందంజలో ఉందన్నారు. నాణ్యమైన విద్యతో పాటు డిజిటల్ విద్యను అందించడం ద్వారా మన పిల్లలను భవిష్యత్ నాయకులుగా తీర్చిద్దేందుకు ఈ పథకం బాటలు వేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మన ఆపద్బాంధవురాలు ఎమ్మెల్యే గౌతు శిరీషకు మందస మండల తెలుగు యువత తరపున హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# సురేఖ పాణిగ్రాహి పోరాటాలకు శాశ్వత దిక్సూచి!



**పలాస, జులై 24 (వార్త):** కామ్రేడ్ సురేఖ పాణిగ్రాహి పోరాటాలకు శాశ్వత దిక్సూచి అని, ఆమె జ్ఞాపకాలు, ఆమె మాటలు, ఆమె ఆప్యాయత, ఆమె విప్లవ నిబద్ధత మాత్రం ఎప్పటికీ మనతోనే ఉంటాయని పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి పి.కుసుమ పేర్కొన్నారు. శుక్రవారం సురేఖ పాణిగ్రాహి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆ మహోన్నత వ్యక్తిత్వానికి ఎర్రజోహార్లు సమర్పించారు. ఈ సందర్భంగా పోతనపల్లి కుసుమ మాట్లాడుతూ కామ్రేడ్ సురేఖ పాణిగ్రాహి ప్రముఖ విప్లవ కవి, శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాట అమరుడు కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి జీవిత సహచరిని అని తెలిపారు. కుల, మత, వర్గ వివక్షలేని సమాజం కోసం ఆయన చేపట్టిన విప్లవ మార్గంలో ఆమె కూడా తన జీవితాన్ని అంకితం చేశారని,1969లో కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి అమరుడైన తర్వాత కూడా ఆమె ఎన్నడూ వెనక్కి తగ్గలేదని, భర్తను కోల్పోయిన బాధను తనలోనే దాచుకుని, ఆయన ఆశయాలను సజీవంగా ఉంచడమే తన జీవిత ధ్యేయంగా మార్చుకున్నారని అన్నారు. బొడ్డపాడు అమరవీరుల స్మారక స్థలాన్ని ఉద్యమ కార్యకర్తలకు ఒక ఆత్మీయ నిలయంగా మార్చడంలో ఆమె పాత్ర మరువలేనిదని తెలిపారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక

# అప్పలరాజుపై అక్రమ కేసులు అప్రజాస్వామికం

## - పలాస వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు



**పలాస, జులై 24 (వార్త):** పలాస నియోజకవర్గంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద ఘటనను రాజకీయ కక్షసాధింపుతో హత్య కేసుగా చిత్రీకరించి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఆయన కుమారుడు ఆరవ్ వర్మతో పాటు సిద్దార్థ అనే యువకునిపై అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేయడాన్ని పలాస నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం పలాస వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాలు, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపుతో వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ పలాసకు చెందిన దుబ్బ దానయ్య మరణం అత్యంత దురదృష్టకరమైన సంఘటన అని, ఆ కుటుంబానికి జరిగిన నష్టంపై ప్రతి ఒక్కరికీ సానుభూతి ఉందన్నారు. ఒక రోడ్డు ప్రమాదాన్ని చట్టబద్ధంగా ప్రమాద కేసుగా నమోదు చేయాల్సిన పోలీసులు, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి దానిని హత్య కేసుగా మార్చడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలన స్పందించి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించేందుకు సిద్దార్థ త్యాడి ముందుకొచ్చారని గుర్తు చేశారు. మధ్యవర్తుల సమక్షంలో రూ.8.50 లక్షల పరిహారం ఇవ్వడానికి అంగీకరించడమే కాకుండా ఇప్పటికే రూ.1 లక్ష ఏభైవేలు అందజేశారని తెలిపారు. అయినప్పటికీ ఈ కేసుతో సంబంధం లేని అప్పలారాజు కుటుంబాన్ని రాజకీయంగా దెబ్బతీయాలనే ఉద్దేశంతో కుట్రపూరితంగా ఆలోచన చేసి ఆక్సిడెంట్ కేసును హత్య కేసుగా మలిచారని ఆరోపించారు. ప్రతిరోజూ రాష్ట్రంలో ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి ప్రతి ప్రమాదాన్ని హత్య కేసుగా నమోదు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒకే తరహా ఘటనలకు వేర్వేరు ప్రమాణాలు ఎందుకు అమలు చేస్తున్నారని నిలదీశారు. ఇటీవల మందస మండలంలో జరిగిన మరో ప్రమాద ఘటనలో మాత్రం హత్య కేసు నమోదు చేయకపోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. చట్టం తన పరిధిలో స్వతంత్రంగా పనిచేయాల్సి ఉండగా, రాజకీయ ఒత్తిళ్లతో చట్టాన్ని వక్రీకరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. ఒక ప్రమాదాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం హత్య కేసుగా మార్చడం భవిష్యత్తులో సమాజానికి ప్రమాదకరమైన సంప్రదాయంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ సీదిరి అప్పలరాజు వైద్యుడిగా వేలాది మందికి సేవలందించారని, అనంతరం ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా, మంత్రిగా పలాస నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని నాయకులు గుర్తు చేశారు. వైఎస్సార్ ఆసుపత్రి ఏర్పాటు, కిడ్నీ బాధితులకు తాగునీటి పథకాలు, పట్టణాల సుందరీకరణతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఆయన హయాంలో అమలు చేశారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా సమస్యలను మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు బలంగా ప్రశ్నిస్తున్నందుకే ఆయనను రాజకీయంగా వేధించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ముందుగా ఆయన కుమారుడు ఆరవ్ వర్మను రిమాండ్‌కు పంపి, అనంతరం డాక్టర్ సీదిరి అప్పలరాజును కూడా అదే కేసులో నిందితుడిగా చేర్చి అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం కూటమి ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి అక్రమ కేసులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, చట్టాన్ని రాజకీయ ఆయుధంగా ఉపయోగించడం మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రమాద ఘటనలను మానవతా దృక్పథంతో చూడాలని, రాజకీయ రంగు పులమడం మానాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలాస నియోజకవర్గంలోని పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాలు, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొని సీదిరి కుటుంబానికి సంఘీభావం ప్రకటించారు.

## కామ్రేడ్ సురేఖ పాణిగ్రాహికి విప్లవ జోహార్లు



**పలాస, జులై 24 (వార్త):** విప్లవ కవి సుబ్బారావు పాణిగ్రాహి జీవిత సహచరిని కామ్రేడ్ సురేఖ పాణిగ్రాహికి విప్లవ జోహార్లు అర్పిస్తూ విప్లవ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బొడ్డపాడు కాలనీలో ఆమె ప్రథమ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో నక్సల్ భరి పందాను చేపట్టి శ్రీకాకుళ సాయిధ గిరిజన రైతాంగ పోరాటంలో తన కళాని గళాన్ని మేళవించి ఒక చేత పెన్ను మరో చేత గన్ను పట్టిన విప్లవ సాంస్కృతిక ఉద్యమ యోధుడు కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి అని అన్నారు. ఆయనతోపాటు ఆయన బాటలో నడిచిన సురేఖ పాణిగ్రాహి నడిచారని, సుబ్బారావు పాణిగ్రహ అమరుడై 50 ఏళ్ళు తన ఒంటరి ప్రయాణం కొనసాగిందని, 50 ఏళ్ల కాలంలో విప్లవోద్యమానికి అండగా బలపరుస్తూ పాణిగ్రహి ఏ విప్లవ సాంస్కృతిక విలువలకే నిలబడ్డారని, పోరాడారని ఆ విలువల కోసం నిలబడిన సురేఖ పాణిగ్రహి ఈనాటి తరానికి ఆదర్శనీయమైన జీవితం గడపారని, ఆమె పరామర్శకు వచ్చిన విప్లవకారులు ప్రజాసంఘాల ప్రజాస్వాముకువాదులకు, రచయితలకు, కవులకు, సుబ్బారావు పాణిగ్రహి మార్గమే ఈ దేశ విముక్తికి సరైన మార్గమని, అంచరంచల విశ్వాసం విప్లవం మీద ప్రదర్శించే వారిని ఆవిడ నుండి మనం అది స్ఫూర్తిగా పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంకి సురేఖ పాణిగ్రహి, సుబ్బారావు పాణిగ్రాహి తమ్ముడు కుమారుడు నిరంజన అధ్యక్షత న ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంల్ న్యూ డెమొక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, సిపిఐ ఎంల్ లిబరేషన్ కార్యదర్శి తామడ సన్యాసిరావు, పౌరుహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పత్రి దానిష్, ప్రగతిశీల కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పుచ్చ దుర్యోధన, ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు మద్దిల రామారావు, స్వేచ్ఛ మహిళా సంఘం నాయకురాలు నాగమణి, పిడిఎం నాయకులు పోతనపల్లి వైకుంఠ రావు తదితరులు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్ తెప్ప వికాస్ అద్భుత ప్రతిభ

### - అభినందించిన షెడ్యూలు కుల సంక్షేమ సంఘం



**మందస, జులై 21(వార్త):** మందస మండలంలోని లొహరిబంద గ్రామానికి చెందిన తెప్ప వికాస్ అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నాడు. లొహరిబంద ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన తెప్ప వికాస్ పదవ తరగతి పరీక్షల్లో 567 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచాడు. ఈ ఘనత సాధించిన వికాస్ కు ప్రభుత్వం అందించిన షైనింగ్ స్టార్ అవార్డు లభించింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ వికాస్ కనబరిచిన ఈ ప్రతిభ గ్రామానికి, పాఠశాలకు ఎంతో పేరు తెచ్చిపెట్టిందని స్థానికులు అభినందించారు. వికాస్ సాధించిన విజయాన్ని గుర్తించి, షెడ్యూలు కుల సంక్షేమ సంఘం(మందస) తరపున ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వికాస్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కొత్తపల్లి మోహనరావు, ప్రధాన కార్యదర్శి సంక కాళిదాసు తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యా ప్రమాణాల మెరుగుదల

**జలుమూరు, జులై 24 (వార్త):** విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకమని జలుమూరు మండల ఎంపీడీవో చిన్నమ్మడు అన్నారు. శుక్రవారం జలుమూరు మండలం కరవంజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'మెగా పీటీఎం' కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రులు తరచూ పాఠశాలలకు వచ్చి తమ పిల్లల చదువు, క్రమశిక్షణ, ప్రవర్తన గురించి ఉపాధ్యాయులతో చర్చించి తెలుసుకోవడం వల్ల విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి పాఠశాలలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇంటి వద్ద కూడా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, వారి పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు బమ్మిడి మాధవరావు, ఎం.వి.ఎస్. ప్రసాదరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, అభ్యాస నైపుణ్యాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించి పలు సూచనలు చేశారు.



## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు..

# తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమన్వయం కీలకం

**పలాస, జులై 24 (వార్త):** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. వజ్రపుకొత్తూరు మండలంలోని నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న ఎమ్మెల్యే, పిల్లల చదువు, క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసంపై తల్లిదండ్రులు నిరంతరం శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి తమ కుటుంబానికి, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కోరారు. అనంతరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమైన ఎమ్మెల్యే, పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, పాఠశాల



అవసరాలపై చర్చించి వారి సూచనలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, వజ్రపుకొత్తూరు మండల కూటమి అధ్యక్షులు, కార్యదర్శులు, పీఏసీఎస్ చైర్మన్, ఎంపీడీవో, ఎంఈఓ, వెటర్నరీ వైద్యాధికారి, మండల ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

## - పలాస-కాశీబుగ్గ లో స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్న ప్రైవేట్ విద్యాసంస్థలు

**పలాస, జులై 24 (వార్త):** నీట్ పరీక్ష పత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ లో భాగంగా పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో శుక్రవారం కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నాయి. ముందుగానే కళాశాలకు, పాఠశాలకు సెలవులు ప్రకటించి బంద్ కు మద్దతునిచ్చాయి. పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థి సంఘాలు బంద్ నిర్వహించాయి. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వినోద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సాయికుమార్ మాట్లాడుతూ నీట్ లీకేజీ వల్ల 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. నీట్ లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ పరీక్షా పత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గత నెల రోజులుగా జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనపై మోడీ ప్రభుత్వ పోలీసులు కర్కసంగా వ్యవహరించారని, ఈ చర్యలు ఖండించాలని అన్నారు. ఎన్టియేను రద్దుచేసి నీట్ పరీక్షలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. నేడు జరిగిన ఈ బంద్ కు సిపిఐ నాయకులు లండ.వెంకటరావు, వంకల ముకుందరావులు మద్దతు తెలిపారు.

# విద్యా కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అవగాహన

**పలాస, జులై 24 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం విద్యా కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అవగాహన ఎంతో అవసరమని రెవెన్యూ డివిజనల్ అధికారి, పలాస అప్పలరాజు అన్నారు. శుక్రవారం పలాస మండలం శాసనం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మధ్యాహ్న భోజనశాల, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించి, పరిశుభ్రత, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా తరగతి ఉపాధ్యాయులతో నిర్వహించిన పరస్పర సమావేశంలో పాల్గొని, విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, అభ్యాస స్థాయి, క్రమశిక్షణ తదితర అంశాలపై తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల మధ్య జరిగిన సంభాషణను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యత, మెనూ, పరిశుభ్రత, పోషకాహార ప్రమాణాలపై విద్యార్థులను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో అప్పలరాజు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



## శ్రీకాకుళం

## అప్పలరాజు అరెస్టు అన్యాయం

### - డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతి

### - మందసలో వైఎస్సార్ సీపీ శ్రేణుల నిరసన



**మందస, జులై 24(వార్త):** మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మందస మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మందసలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించి, నిరసన తెలిపారు. భారత రాజ్యాంగానికి తిలోదకాలిచ్చి రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. వినతిపత్రం సారాంశాన్ని విలేకరులకు వివరించారు. మీరు.. స్వతంత్ర సమరయోధులు రచించిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తుంది. ప్రజల డాక్టర్, ప్రజా సేవకుడు డాక్టర్ అప్పలరాజు ప్రజల పక్షపాతి. మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి వారసుడు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ పార్టీ నాయకుడిగా, ఎంఎల్ఏగా, మంత్రిగా మాప్రాంతంలో ఎంతో అభివృద్ధికి కృషి చేసిన మా డాక్టర్ అప్పలరాజును అన్యాయంగా అక్రమ కేసుల్లో ఇరికించారు. సాధారణ యాక్సిడెంట్ కేసును కక్ష, కుట్రపూరితంగా హత్య కేసుగా మార్చి, అక్రమంగా అరెస్ట్ చేశారు. రెడ్ బుక్కు రాజ్యాంగానికి వ్యతిరేకంగానూ అప్పలరాజు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా మా డిమాండ్ కు మద్దతు తెలుపుతూ.. చంద్రబాబుకు జ్ఞానోదయం కలగాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు మందస మండల ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మందస మండల పార్టీ అధ్యక్షుడు దల్లి జానకిరెడ్డి, జిల్లా కార్యదర్శి అగ్గున్న సూర్యారావు, ఎంపీపీ డొక్కరి దానయ్య, పార్టీ నాయకులు సొర్ర డిల్లీరావు, అందాల శేషగిరి, సిందిరి జగన్, గిన్ని తిరుపతిరెడ్డి, శానాపతి కిషోర్ కుమార్, బత్తిన లక్ష్మణ్, దున్న హరికృష్ణ, నీలకంఠం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అగ్నిమాపక ఉద్యోగుల సహాయం



**సోంపేట, జులై 24(వార్త):** కాంట్రాక్ట్ లైన్‌మన్‌గా పనిచేస్తూ ఇటీవల సోంపేటలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన జింకిభద్ర గ్రామానికి చెందిన నాతి ధర్మారావు కుటుంబానికి స్థానిక అగ్నిమాపక శాఖ అధికారి కే.సూర్యారావు తో పాటు తోటి ఉద్యోగులు కలసి 12 వేల రూపాయల నగదు సహాయాన్ని శుక్రవారం అందజేశారు. పేదరికంతో కుటుంబాన్ని నెట్టుకు వస్తున్న ధర్మారావు పరిస్థితి ఎవరికి రాకూడదని ఫైర్ ఎస్సై సూర్యారావు అన్నారు. మిగతా వర్గాలు కూడా ఇటువంటి కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అందజేత కార్యక్రమంలో సూర్యారావుతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహన, చైతన్యమే అభివృద్ధికి మూలం

### - రాష్ట్ర బీసీ సంఘం నాయకుల ఉద్ఘాటన

**సోంపేట, జులై 24 (వార్త):** వెనుకబడిన కులాలతో కలిగిన ఈ సమాజంలో ప్రతి కుటుంబం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల అవగాహన పెంచుకోవాలని, చైతన్యం పెంపొందించుకోవాలని తద్వారా అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షులు షేక్ బ్రహ్మయ్య,ఈ. ఆంజనేయులు గౌడ్, మాజీ రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దక్కత లోకేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎం.జె.పూలే బీసీ సంఘం అధ్యక్షుడు బీన ఢిల్లీ రావు ఆధ్వర్యంలో గురువారం సోంపేటలో బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నేతలు పలు విషయాలను మాట్లాడారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలల్సిన బాధ్యత మనదేనని అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ద్వారా పథకాల పట్ల అవగాహన పెంపొందించుకొని వాటి ప్రయోజనాలు పొందేందుకు తగురీతలో కృషి చేయాలని అన్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అనే రీతిలో కాకుండా స్వతహాగా మనమే వాటి సాధనకు ప్రయత్నం చేయాలని అన్నారు. వెనుకబడ్డ కులాల్లో వృత్తిరీత్యా వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం బ్యాంకుల ద్వారా మంజూరు చేస్తున్న సబ్సిడీ రుణాలను అలాగే చిన్నచిన్న పరిశ్రమలను సద్వినియోగం చేసుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఐక్యత, చైతన్యం ద్వారానే వెనుకబడ్డ కులాలు పురోగతి సాధించగలమని అన్నారు. వ్యవస్థలో అధికార యంత్రాంగం ద్వారా ఎటువంటి నిర్లక్ష్యం గానీ లోపాలు గాని జరిగిన ఎడల వాటిని తొలగించేందుకు కూడా తగు పద్ధతులు ఉన్నాయని వివరించారు. వ్యవస్థలో ప్రతి అధికారి ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం పనిచేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం జరిగినప్పుడు అటువంటి వారి పట్ల చర్యలు తీసుకునే అవకాశాలు కూడా ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో వ్యవసాయదారులు అధికంగా ఉన్నారని రైతులంతా పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. మనం కొనుగోలు చేసే లీటర్ మంచినీరు 20 రూపాయలకు లభిస్తుండగా మనం విక్రయించే ఆవుపాలు ఇప్పటికీ లీటర్ 32 రూపాయలకి మాత్రమే వ్యాపార సంస్థలు కొనుగోలు చేయడం దురదృష్టకరమని అన్నారు. ఈ సమస్యపై బీసీ సంఘాల ఆధ్వర్యంలో పోరాటం జరుగుతుందని పేర్కొన్నారు. బీన ఢిల్లీ రావు మాట్లాడుతూ సోంపేట మెయిన్ రోడ్డు బారువా ఓడరేవుకు అనుసంధానించబడిందని అప్పట్లో 66 అడుగుల వెడల్పు కలిగి ఉన్న రోడ్డు ప్రస్తుతం 40 అడుగులు కూడా లేదని దీన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర సంఘం దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరరావు, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



# 21 నుంచి శ్రీకాకుళంలో రాష్ట్రస్థాయి తైక్వాండో సమరం

## - పోటీల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం, జులై 24(వార్త):** శ్రీకాకుళం జిల్లా తైక్వాండో అసోసియేషన్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్-2026' పోటీల వాల్ పోస్టర్‌ను స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ లాంఛనంగా ఆవిష్కరించారు. అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులతో కలిసి ఆయన పోస్టర్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఇటువంటి ప్రతిష్ఠాత్మక రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

### పోటీల వివరాలు:

**తేదీలు:** ఆగస్టు 21, 22, 23 (శుక్ర, శని, ఆదివారాలు)

**వేదిక:** వైఎస్ఆర్ మున్సిపల్ కళ్యాణ మంటపం, 7 రోడ్ల కూడలి, శ్రీకాకుళం.

రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ఛాంపియన్‌షిప్‌ను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమర మురళీమోహన్, కొమర మోహన్ కృష్ణ, మనోజ్ కుమార్ భాస్కరరావు, ప్రతినిధులు కనకల మురళీకృష్ణ, కింతలి మండల్, రెడ్డి సాయిరాం, లోకేష్, పి.శ్రీను పాల్గొన్నారు.




## విద్యా ప్రమాణాల పెంపునకు ప్రభుత్వం కృషి



**సారవకోట, జులై 24 (వార్త):** సారవకోట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (4.0)లో సారవకోట మండల తెలుగుదేశం పార్టీ రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్యా రంగంలో ప్రతి ఏడాది నాణ్యతను పెంపొందించేలా సంస్కరణలు చేపడుతూ, ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. తల్లిదండ్రులకు దూరంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ హాస్టల్‌పై విశ్వాసంతో బాలికలు విద్యను అభ్యసిస్తున్నారని, ఆ నమ్మకాన్ని ఉపాధ్యాయులు, సిబ్బంది నిలబెట్టుకోవాలని సూచించారు. విద్యార్థినుల విద్యతో పాటు వారి భద్రత, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ధర్మాన తేజ్ కుమార్ హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సారవకోట మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్‌రావు, మాజీ ఎంపీటీసీ కోన వెంకటేష్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి కాంతమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థినులు, ప్రభుత్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువు పనుల్లో కార్మికులతో మమేకమైన కాంగ్రెస్ నాయకులు

### - ప్రభుత్వ హామీల అమలుపై కార్మికుల అసంతృప్తి

### - ఓటరు జాబితాలో పేర్లు తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచన



**జలుమూరు, జులై 24 (వార్త):** తోటగుండం చెరువు వద్ద పూడికతీత పనులు చేపడుతున్న కార్మికులను కాంగ్రెస్ నాయకులు కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మామిడి సత్యనారాయణ కార్మికులు, రైతు కూలీలతో మమేకమై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన పలు హామీలు ఇప్పటికీ అమలు కాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి మహిళకు రూ.15 వేల ఆర్థిక సాయం, నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేల భృతి, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై దృష్టి సారించలేదని ఆరోపించారు. అనంతరం మామిడి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వాలకు తగిన సమయంలో ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. అలాగే, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ముగుస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. పేరు లేకపోయినా లేదా ఏవైనా తప్పులు ఉన్నా సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి సవరణలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భేరి వెంకటరమణ, స్థానిక నాయకులు, గ్రామస్తులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పీటీఎం 4.0 వేడుకలు

**ఇచ్ఛాపురం, జులై 24(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇచ్ఛాపురం మండల విద్యాశాఖాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకర సూర్యారావు అధ్యక్షతన మెగా పేరెంట్ మీటింగ్ 4.శీ సమావేశం జరిగింది బీసీ కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి హాజరయ్యారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.ప్రభాకర్, డిప్యూటీ తహసిల్దార్ వెంకటరమణ , పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కె.పాపారావు పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు పత్రి తవిటయ్య,కాళ్ల దిలీప్ పాల్గొన్నారు.బాలకృష్ణ పురం లో బొరుభద్ర లోహిదాస్ పాల్గొన్నారు. కొలిగాం లో మొక్కలు నాటారు .ఈదుపురం కాంద్ర వార్డు స్కూల్లో సమావేశం జరిగింది. ఈదుపురం ,కేసు పురం నీలాపు పుట్టుగ సమావేశంలో మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీ రావు నాటక కార్పొరేషన్ డైరెక్టర్ దక్కత కామేశ్వర రావు పాల్గొన్నారు.పంజా వీధి పాఠశాల ప్రభుత్వ బాలుర బాలికల జూనియర్ కళాశాలలో సమావేశాలు నిర్వహించారు.మున్సిపల్ బాలికొన్నత పాఠశాల లో కమిషనర్ రమేష్ మాజీ వైస్ చైర్ పర్సన్ ఉలాల భారతి దివ్య పాల్గొన్నారు.




# విద్యార్థి దశ మనిషి జీవితానికి కీలకం



**మందస, జులై 24(వార్త):** విద్యార్థి దశ మనిషి జీవితానికి కీలకమని పలువురు వక్తలు అన్నారు. మందస పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.తేజేశ్వరరావు సభ అధ్యక్షులుగా మాట్లాడుతూ నేటి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో నూతన మార్పులతో ముందుకు నడుస్తుందన్నారు. మార్పులకు అనుగుణంగా విద్యార్థులు చదువుకుని తల్లిదండ్రులు చెప్పిన మాటలు విని తల్లిదండ్రులను గౌరవిస్తూ సమాజంలో పెద్దలను గౌరవిస్తూ ఉన్నతమైన లక్ష్యాలను పెంచుకోవాలన్నారు. వాటి సాధనకు నిరంతరం యంత్రాల వలె పనిచేయాలని అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని, ప్రణాళిక బద్ధంగా ముందుకు చేరుకోవాలని సూచించారు. ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు బావన దుర్యోధన, దాసరి తాతారావు, సాలిన మాధవరావు మాట్లాడుతూ విద్యార్థి దశ మానవ జీవితానికి కీలకమైనదని, అందువల్ల ప్రతీ విద్యార్థి సమాజంలో ఉత్తం పౌరులుగా ఉండాలని ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నీ సక్రమంగా వినియోగించుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చే విధంగా నడవాలన్నారు. సమాజ అభివృద్ధిలో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని ఎన్ని ఒడిదుడుకులు వచ్చినప్పటికీ దృఢమైన నమ్మకంతో విజయం చేరుకోవాలని తెలిపారు. తెలుగు అధ్యాపకులు గురుగుబెల్లి రమణమూర్తి మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రులకు మించిన దైవం లేదని, వారు చెప్పిన విధముగా విద్యార్థి దశలో నడుచుకొని, దేశంలో సంపదను సృష్టించడంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. విద్యార్థి దశలో చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని, ఉత్తమ ఫలితాలు సాధించి ముందుకు నడవాలని, విద్యార్థి దశలోనే విద్యార్థులు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలను, గౌరవించి ఉపాధ్యాయులు చెప్పిన విద్యలను సకాలంలో నేర్చుకుని సమాజంలో సంపదను సృష్టించాలని అన్నారు. ఆత్మీయ సమావేశంలో విద్యార్థులు తల్లులకు పాదపూజ నిర్వహించారు. మాదక ద్రవ్యాలు వినియోగం వల్ల కలిగే అనర్థాలను అంజలి మహంతి .. విద్యార్థులకు చక్కగ వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎస్ఎంఆర్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ మోహనాచారి సవర జోత్స్నకు రూ.3వేలు, శివశంకర్ సాహు రూ.2వేలు నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మౌనిక, కార్తీక్, సతీష్ చంద్రనాయక్, ఎస్.కామరాజు, జి.త్రివేణి లకు, ప్రథమ సంవత్సరంలో అంజలిపాడి, బిపిన్ నాయక్, తెలుకుల విజయ్, గంభీర్ సవర, సవర దినేష్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బబుల్ సాహు, డొక్కరి దుర్యోధన, పైడి గోవింద రాజులు, లోకనాథం సోమేశ్వరరావు, నడిమింటి నాగభూషణ్, దాసరి శాంతకుమారి, బురద రినీషా, డి.తిరుపతిరావు, టి.భాస్కరరావు, ఆర్.లింగరాజు, రాజాన మహేష్, ఎం.చంద్ర శేఖర్, గార కృష్ణారావు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై విద్యార్థి సంఘాల నిరసన

**నరసన్నపేట, జులై 24 (వార్త):** నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నరసన్నపేట మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. బంద్‌కు విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు మద్దతు తెలుపుతూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు తెరిచి ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలను సందర్శించి, బంద్‌కు సహకరించాలని యాజమాన్యాలను కోరారు. నీట్ పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకల వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల ప్రతినిధులు సంతోష్, అరవింద్, సోమశేఖర్, జగన్ మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విశ్వసనీయతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విధంగా జరుగుతున్న ఘటనలను ఉపేక్షించబోమని, కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. డిమాండ్లను పట్టించుకోకపోతే రానున్న రోజుల్లో నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బంద్ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.




# ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా

### - పైప్‌లైన్ మరమ్మతుల నేపథ్యంలో ప్రత్యేక చర్యలు

### - నాలుగు రోజులుగా నీటి సమస్య ఎదుర్కొన్న స్థానికులకు ఊరట

**నరసన్నపేట, జులై 24 (వార్త):** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో గత నాలుగు రోజులుగా పైప్‌లైన్లు దెబ్బతినడంతో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యపై స్పందించిన పంచాయతీ అధికారులు శుక్రవారం ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేశారు. పంచాయతీ పరిధిలోని పలు వీధుల్లో ప్రత్యేకంగా మూడు ట్యాంకర్లను ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటిని అందించారు. నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలకు ప్రాధాన్యత ఇచ్చి సరఫరా చేపట్టడంతో స్థానికులకు కొంత ఊరట లభించింది. దెబ్బతిన్న పైప్‌లైన్ల మరమ్మతు పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వాటిని పూర్తిచేసి సాధారణ తాగునీటి సరఫరాను త్వరలోనే పునరుద్ధరిస్తామని పంచాయతీ అధికారులు తెలిపారు. అప్పటి వరకు అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందిస్తామని పేర్కొన్నారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. నీటి సరఫరా పూర్తిస్థాయిలో పునరుద్ధరించే వరకు ట్యాంకర్ల ద్వారా నిరంతర సరఫరా కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**సారవకోట, జులై 24 (వార్త):** సారవకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు మంజూరు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుశీల్ కుమార్ తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న మొత్తం 180 మంది విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రథమ సంవత్సరంలో 80 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారని, అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతున్నందున మరింత మంది విద్యార్థులు చేరే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు విద్యలో రాణించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలు వారి భవిష్యత్‌కు బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు. ప్రవేశాలకు ఇంకా అవకాశం ఉన్నందున పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని ప్రిన్సిపాల్ సుశీల్ కుమార్ కోరారు.



## ఆదుకున్న ఎస్బీఐ..!

### -ప్రమాదంలో మృతిచెందిన ఖాతాదారుడి కుటుంబానికి రూ.40 లక్షలు అందజేత




**మెళియాపుట్టి, జులై 24 (వార్త):** ఒక ప్రమాదం కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చినా.. ముందుచూపుతో తీసుకున్న బీమా పాలసీ ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచింది. మెళియాపుట్టి మండలం కోసమాల గ్రామానికి చెందిన ముల్లి చంద్రరావు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చాపర శాఖ ద్వారా సంవత్సరానికి రూ.2,000 ప్రీమియంతో వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ తీసుకున్నారు. అయితే, దురదృష్టవశాత్తు ఆయన ఇటీవల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎస్బీఐ చాపర శాఖ వారు బీమా క్లెయిం ప్రక్రియను పూర్తి చేసి, రూ.40 లక్షల బీమా మొత్తాన్ని మృతుడి భార్య ముల్లి విజయలక్ష్మికి బొబ్బిలి రీజినల్ మేనేజర్ ఎం. రమేష్ నాయుడు, ఎస్బీఐ జనరల్ క్లస్టర్ మేనేజర్ డి.ప్రవీణ్‌కుమార్ శుక్రవారం సాయంత్రం బీమా చెక్కును ఆమెకు అందించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్బీఐ రీజినల్ మేనేజర్ రమేష్ నాయుడు మాట్లాడుతూ, జీవితంలో ఎలాంటి ప్రమాదం ఎప్పుడు ఎదురవుతుందో చెప్పలేమని, అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేది బీమా మాత్రమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎస్బీఐ బీమా పథకాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్బీఐ చాపర శాఖ మేనేజర్ రవ్వ రవితేజ, ఫీల్డ్ ఆఫీసర్ బల్ల సునీల్ కుమార్, స్టాఫ్, ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ధర్నాకు మద్దతుగా న్యాయవాదుల నిరసన



**ఇచ్ఛాపురం, జులై 24(వార్త):** ఇచ్ఛాపురం మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్ట్ ఆవరణలో న్యూఢిల్లీ వద్ద జంతర్ మంతర్ పోలీసులు లాఠీ చార్జ్ స్టూడెంట్స్ పై జరిపి తీవ్రంగా గాయపరిచినందుకు నిరసనగా ఇచ్ఛాపురం బార్ అసోసియేషన్ సభ్యులు అంతమంది ఏకగ్రీవంగా నిరసన తెలుపుతూ కోర్ట్ విధులకు గైర్హాజరై నిరసన తెలియజేశారు. నీట్ విద్యార్థులకు సంఘీభావంగా నిరసన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నందికి రమణయ్య రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రేమలత పట్నాయక్, సెక్రటరీ ఎం. రాంబాబు, జాయింట్ సెక్రెటరీ డి. కృష్ణమూర్తి రెడ్డి, ట్రెజరర్ ఆర్. దేవరాజ్ రెడ్డి న్యాయవాదులు గిన్ని సీతయ్య రెడ్డి, జి.కామేష్, అనపాన బైరాగిరెడ్డి, ఎస్. వి. ఎస్. రంగారావు, పాతిర్ల భీమారావు, మనోజ్‌కుమార్ సామంతో, భారతి దివ్య, ప్రహ్లాద రెడ్డి సత్యనారాయణ పాడీ, వేణు, మురళి, ఎస్ ఎల్.నారాయణ, సూర్యనారాయణ, ఏ.నారాయణ రావు, సత్యనారాయణ, కలిప్రసాద్, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## కె.మత్స్యలేశములో పల్లెనిద్ర

**ఎచ్చెర్ల, జులై 24 (వార్త):** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సబ్ ఇన్‌స్పెక్టర్ జి. హరికృష్ణరావు.. తన సిబ్బందితో కలిసి కె.మత్స్యలేసము గ్రామంలో కమ్యూనిటీ అవుట్‌రీచ్ పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వేట సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నియమ నిబంధనలు సక్రముగా పాటించాలని, అనుమానిత వ్యక్తులు గూర్చి, దేశ వ్యతిరేక శక్తులు, బాలికల అక్రమ రవాణా గురించి వారికి అవగాహన కల్పించారు. అనుమానితులు, గుర్తు తెలియని వ్యక్తులు తారసపడినా, నిషేధిత మారక ద్రవ్యాలు తీరం వెంబడి రవాణా జరిగినా కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1093 కళింగపట్నం ఎస్.హెచ్.ఓ. వారి నెంబర్ 9392914712 సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమానికి మత్స్యకారులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల భాగస్వామ్యమే విద్యార్థికి పునాది

**లి నరసన్నపేటలో ఘనంగా 'మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ 4.0'**

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే రమణమూర్తి, బగ్గు అర్చన**




**నరసన్నపేట, జులై 24 (వార్త):** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యమే ప్రధాన పునాది అని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ 4.0' విద్యార్థుల కలలకు సహకార వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన 'మెగా పేరెంట్--టీచర్స్ మీటింగ్ 4.0' కార్యక్రమానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యను కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా విలువలతో కూడిన నాణ్యమైన విద్యను ప్రతి విద్యార్థికి అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. డిజిటల్ విద్య, ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలల బలోపేతం, మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంకేతిక పరిజ్ఞానం, సంస్కృతి-సంప్రదాయాల్లోనూ రాణించేలా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ విద్యా ఉత్సవంలా సాగడం ఆనందదాయకమన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య నిరంతర సంభాషణ కొనసాగినప్పుడే విద్యార్థుల్లోని లోపాలను సకాలంలో గుర్తించి సరిదిద్దడం సాధ్యమవుతుందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అస్తమించిన 'పేదల డాక్టర్'

**- డాక్టర్ పాలవలస శశిభూషణరావు కన్నుమూత**

**- ఏజెన్సీ ప్రజలకు దశాబ్దాలపాటు నిస్వార్థ వైద్యసేవలు**



**కొత్తూరు, జులై 24(వార్త):** మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో పేదలు, గిరిజనులకు దశాబ్దాలపాటు నిస్వార్థంగా వైద్యసేవలందించి 'పేదల డాక్టర్'గా ప్రజల అభిమానాన్ని చూరగొన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ పాలవలస శశిభూషణరావు (82) గురువారం రాత్రి కన్నుమూశారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన విశాఖపట్నంలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో కొత్తూరు, సీతంపేట, భామిని తదితర ఏజెన్సీ ప్రాంతాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. వీరఘట్టం మండలం నీలానగరం గ్రామంలో 1944లో జన్మించిన శశిభూషణరావు 1967లో ఎంబీబీఎస్ పూర్తి చేసి ప్రభుత్వ వైద్యుడిగా సేవలు ప్రారంభించారు. సీతంపేట ఏజెన్సీ, పాతపట్నం తదితర మారుమూల ప్రాంతాల్లో పేదలకు అందుబాటులో వైద్యసేవలు అందించి ప్రత్యేక గుర్తింపు పొందారు. సివిల్ సర్జన్ హోదాలో పదవీ విరమణ చేసిన తర్వాత కొత్తూరులో స్థిరపడి సేవలను కొనసాగించారు. ఆసుపత్రిలో చేరే ముందు రోజు వరకు కూడా రోగులను పరీక్షించడం ఆయన సేవానిరతికి నిదర్శనంగా నిలిచింది. సేవనే జీవిత ధ్యేయంగా భావించిన డాక్టర్ శశిభూషణరావు మరణం వైద్య రంగానికే కాకుండా ఏజెన్సీ ప్రజలకు, తూర్పు కాపు సమాజానికి తీరని లోటని పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన చూపిన సేవామార్గం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## 'పట్నాల మోహనరావు ఆచారి' దాతృత్వం

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.లక్ష విరాళం**

**ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు**



**మందస, జులై 24(వార్త):** డాక్టర్ పట్నాల మోహనరావుఆచారి మరోసారి దాతృత్వం చూపారు. మందస అభివృద్ధి కార్యక్రమాలకు విశేష కృషి చేస్తున్న ప్రొఫెసర్ మోహనరావుఆచారి మందస పట్టణమంటే ఆయనకు ప్రాణంగా మారింది. దీంతో మరోసారి ఆయన లక్ష రూపాయలను మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి అందజేసి, తన ఉదారతను చాటుకున్నారు. అంతేకాకుండా ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించారు. విద్యావేత్తగా మంచి పేరున్న ఆయన విద్యాభివృద్ధికి ఎంతగానో పాటుపడుతున్నారు. మందస ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ప్రిన్సిపాల్ బి.తేజేశ్వరరావు జరిగింది. ఈ సందర్భంగా పట్నాల మోహనరావుఆచారి తన సందేశాన్ని ఫోన్ ద్వారా అందించారు. 972/1000 మార్కులతో కాలేజీ టాపర్ గా నిలిచిన మౌనిక గౌడ్, రాష్ట్రస్థాయిలో ప్రథమ, తృతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన సవర జోష్ణ, సాహు శివశంకర్ లకు పట్నాల మోహనరావుఆచారి అందించిన ప్రోత్సాహక నగదు బహుమతులను దాసరి తాతారావు, బావన దుర్యోధన, దుంకురు తిరుపతిరావు చేతుల మీదుగా అధ్యాపక బృందం అందజేసింది. కాలేజీ అధ్యాపక వర్గం రమణమూర్తి, బబుల్లా సాహు, నరేష్ చేసిన కృషికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ బి.తేజేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీ అభివృద్ధికి కృషి చేస్తున్న దాతల్లో ముఖ్యదాతగా పట్నాల మోహనరావుఆచారి నిలిచారని అన్నారు. కాలేజీకి మధ్యాహ్న భోజన పథకం మంజూరైనప్పటికీ, వంటగది నిర్మాణం లేకపోవడం వలన ఈ పథకం అమలు అగమ్యగోచరంగా మిగిలిందని తెలిపారు. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఎస్ఎంఆర్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ మోహనరావుఆచారి సమస్యను గుర్తించి వంటషెడ్ నిర్మాణానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి కాలేజీకి అండగా నిలిచారని కొనియాడారు. ఆయన చేసిన ఈ ధాతృత్వానికి కాలేజీ ప్రిన్సిపాల్ బి.తేజేశ్వరరావు, కాలేజీ అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అలాగే గిన్ని తిరుపతిరెడ్డి, కంచిబెహరా, కుశరాజు, సోమేశ్వరరావు, శ్రీనివాస పాడి, మామిడి కోదండరావు తదితరులు ఆయన దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## హిరమండలం కేజీబీవీలో వైభవంగా పీటీఎం



**హిరమండలం, జులై 24 (వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ కార్యక్రమం శుక్రవారం హిరమండలం కేజీబీవీ, కళాశాలలో ప్రిన్సిపల్ గాయత్రి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి ప్రతినిధి తూలుగు తిరుపతిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు,ఉ పాధ్యాయులు, విద్యార్థులు ఒకే వేదికపై కవడం ద్వారా పిల్లల చదువు. ప్రవర్తన విద్యా పురోగతిపై సమగ్ర అవగాహన ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా మంచి విలువలు,క్రమశిక్షణ. సత్ప్రవర్తన అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ మెగా పీటీఎం విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని ఆయన కొనియాడారు. నేటి ప్రభుత్వ పాఠశాలలో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాళీప్రసాద్, తహశీల్దార్ బాలకృష్ణ. ఎంపీటీసీ సభ్యుడు టి.శంకర్, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సేవలో సత్యసాయి భక్తులు



**కవిటి, జులై 24(వార్త):** కవిటి మండలం రాజపురం గ్రామానికి చెందిన సత్యసాయి భజన మండలి సభ్యులు ప్రతినెలా కొన్ని నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందిస్తూ ఆదుకుంటున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సన్యాసి పుట్టుక గ్రామం నుంచి ఈరోతూ గంగమ్మ, సీమూరు గ్రామం నుంచి శివంగి పద్మావతి అదే గ్రామం నుంచి జుత్తు బంగారమ్మ, కవిటి నుంచి లక్ష్మీ బెహరా అనే నిరుపేద మహిళా కుటుంబాలకు ఒక నెలకు సరిపడే విధంగా నిత్యవసరాల కిట్లను అందించి తమ ఉదార స్వభావాన్ని చాటిచెప్పారు. ఈ సహాయం పట్ల ఆయా కుటుంబాలతో పాటు అక్కడి ప్రజలు సత్యసాయి భక్తుల సేవలను కొనియాడుతూ అభినందించారు.

## లోలుగు కేజీబీవీలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్



**పొందూరు, జులై 24(వార్త):** లోలుగు కజీబీవీలో మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేశారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ఎస్వో, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ కూటమి సంక్షేమాన్ని తీసుకెళ్లాలి



**పలాస, జులై 24 (వార్త):** " కూటమి సంక్షేమం తీసుకెళ్లే కార్యకర్తలే విజయ రథసారథులని" పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు చేరువ చేయడమే ప్రతి కార్యకర్త బాధ్యత అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. పలాసలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో నియోజకవర్గ ద్వితీయ శ్రేణి నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, కన్వీనర్లు, కో-కన్వీనర్లు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కార్యకర్తలకు ఎమ్మెల్యే గౌతు శిరీష సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను వివరించి, అర్హులందరికీ పథకాలు చేరేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచేలా వ్యవహరించాలని కోరారు. సమావేశంలో మాట్లాడిన యార్లగడ్డ వెంకన్న చౌదరి రాబోయే ఎన్నికలే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కింద అర్హతను బట్టి నెలకు రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుండగా, 'దీపం-2' కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు చెప్పారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ 'స్త్రీ శక్తి' కార్యక్రమంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని వివరించారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లకు రూ.15 వేల, మత్స్యకారులకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేల వరకు ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లలో రూ.5కే భోజనం అందిస్తూ పేదల ఆకలి తీర్చుతున్నామని తెలిపారు. పేదలకు 5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి పంపిణీకి సిద్ధం చేశామని, మరో 5 లక్షల ఇళ్ల పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతోందని వివరించారు. గీత కార్మికులకు మద్యం దుకాణాల కేటాయింపు, వడ్డెరలకు మైనింగ్ లీజులు, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు ఉచిత వైద్యం, సీఎంఆర్ఎఫ్ ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక సాయం వంటి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో ఏపీ టీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, సూరాడ మోహనరావు, కుత్తుమ లక్ష్మణరావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, కన్వీనర్లు, కో-కన్వీనర్లు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నత భవిష్యత్ ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆముదాలవలస, జులై 24 (వార్త):** సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస గ్రామంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల (4.0) సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలకు చేరుకున్న ఆయనకు ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేయడం వల్ల పిల్లల విద్యాభ్యాసానికి అవసరమైన ఖర్చులు సులభంగా భరించగలుగుతున్నారని తెలిపారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా ప్రతి కుటుంబంలో విద్య పట్ల బాధ్యతను పెంపొందించే గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పాఠశాలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. గిరిజన, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పట్టణ ప్రాంతాల విద్యార్థులతో సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ విద్య, నాణ్యమైన బోధన, మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అనంతరం ఎమ్మెల్యే .. తరగతి గదులు, వసతి గృహం, భోజనశాల, తాగునీటి సదుపాయం, పరిశుభ్రత తదితర మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. అవసరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తూ, పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## శాకాంబరిగా విజయ దుర్గ అమ్మవారు



**సోంపేట, జులై 24(వార్త):** సోంపేట పట్టణం శివారున వెలసిన శ్రీ విజయ దుర్గ అమ్మవారు శుక్రవారం శాఖంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అమ్మవారు శాకంబరిగా కనువిందు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ విజయ దుర్గ ఆలయ కమిటీ ఇందుకు తగు ఏర్పాట్లు చేశారు.

## మందస గురుకులంలో మెగా పేరెంట్స్ డే



**మందస, జులై 24(వార్త):** భైరిసారంగపురం పంచాయతీలో గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో మెగా పేరెంట్స్ డే ఘనంగా జరిగింది. గురుకులాల శ్రీకాకుళం జిల్లా కోఆర్డినేటర్ వై.యశోదలక్ష్మి ప్రత్యేకంగా హాజరయ్యారు. ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గురుకులం వార్షిక ప్రణాళిక వివరించారు. తల్లిదండ్రుల సహకారం ఎప్పటికీ మరువలేనిదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు, గురుకులం సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మెగా పేరెంట్స్ మీటింగ్



**జలుమూరు, జులై 24 (వార్త):** శ్రీముఖలింగం జెడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు జలుమూరు మండలంలోని అన్ని పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్-4.0 కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశాలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థుల విద్యాభివృద్ధిపై చర్చించారు. శ్రీముఖలింగం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో సుమారు 160 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, హాజరు, పరీక్షల ఫలితాలు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల అమలు తదితర అంశాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. పిల్లల భవిష్యత్ అభివృద్ధికి పాఠశాల-తల్లిదండ్రుల సమన్వయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈవోలు), ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మాజీ వైస్‌ప్రెసిడెంట్ గుంట కర్ణవీరుడు, రిటైర్డ్ కమ్యూనికేషన్ సీఐ సూర్యారావు, బి. యోగి, దేవా, బి.వి. రమణ,బలరాం,ఎం.రామరావు పంచాయతీ కార్యదర్శి, వైద్యశాఖ అధికారులు, పీఎంసీ సభ్యులు పాల్గొని విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణను అలవర్చుకునేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వక్తలు కోరారు. సమావేశం అనంతరం తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి తమ సహకారం అందిస్తామని హామీ ఇవ్వగా, అధికారులు విద్యార్థుల భవిష్యత్ కోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546